శివాలయానికి ముస్లిం యువకుడి విరాళం

కౌటాల, జూన్ 29 : మండల కేంద్రం లోని సదాశివపేట శివాలయంలో విద్యుత్ సరఫరా అంతరాయం ఉండ డంతో రూ.30వేల విలువ చేసే ఇన్వ ర్టర్‌ను కాగజ్‌నగర్ పట్టణానికి ఎలక్ట్రీ షియన్ సయ్యద్ గౌస్ శనివారం విరా శంగా ఇచ్చాడు. ఆలయ ప్రధాన అర్చ కులు అంబేద శంకరయ్య, సంతోష్ తెలుపగా వెంటనే స్పందించిన గౌస్ తన సొంత డబ్బుతో ఆలయానికి ఇన్వర్టర్ తెచ్చి ఇచ్చాడు. గౌస్‌ను స్థాని కులు అభినందించారు.

వారసంతలకు వేలం

తాండూర్, జూన్ 29 : తాండూర్, రేచిని గ్రామ పంచాయతీల పరిధిలో 2024-25 సంవత్సరానికి గాను ప్రతి బుధవారం, నిర్వహించే కూరగా యల సంతకు శనివారం వేలం పాటలు నిర్వహించారు. తాండూర్ సంతకు మండల కేంద్రానికి చెందిన మోబిన్‌అలీ రూ. 70వేలకు దక్కించు కున్నారు. రేచిని సంతకు సరైన ధర రాకపోవడంతో వేలం పాటను వాయిదా వేశారు. ఈ వేలం పాటలో ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎంపీవో అక్తార్ మొయినొద్దీన్, పంచాయతీ కార్యదర్శులు తపాస్ కుమార్, శ్రీని వాస్, పలువురు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కాగజ్‌నగర్, జూన్ 29: కాగజ్‌నగర్ పట్టణంలోని వివేకానంద జూనియర్ కళాశాలలో పట్టణ సీఐ శంకరయ్య సైబర్ నేరాలపై విద్యార్థులకు శని వారం అవగాహన కల్పించారు. అప రిచిత వ్యక్తుల మెసేజ్‌లు, లింకులు, కాల్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అంజయ్య, కళాశాల కరస్పాం డెంట్ హనోక్, విద్యార్థులున్నారు.

అనాథ శవం గుర్తింపు

జన్నారం, జూన్ 29 : మండలంలో పొనకల్ శ్రీలంకకాలనీ చర్చి పక్కన గల ఒర్రెలో అనాథ శవాన్ని గుర్తించి నట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు. శని వారం సాయంత్రం గుర్తు తెలియని వ్యక్తి మరణించాడని పొనకల్ పంచా యతీ కార్యదర్శికి సమాచారం రావ డంతో అక్కడకు వెళ్లి పరిశీలించగా మృతుడు జంగు(50) అని గుర్తిం చారు. పంచాయతీ కార్యదర్శి రాహుల్ ఫిర్యాదు మేరకు కేసు నమో దుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజవర్ధన్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ప్రభుత్వ దవాఖానలో మౌలిక వసతులు కల్పించాలి

• బీజేపీ నాయకుల డిమాండ్ • దవాఖాన ఎదుట ధర్నా

ప్రభుత్వ దవాఖాన ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

చెన్నూర్, జూన్ 29: చెన్నూర్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు మౌలిక వసతులు కల్పించాలని బీజేపీ పార్లమెంటు కన్వీనర్ వెంకటేశ్వర్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ప్రభుత్వ దవాఖాన ఎదుట శనివారం బీజేపీ నాయకులు ధర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత దవాఖాన అభివృద్ధి కోసం గత కేసీఆర్ ప్రభుత్వం విడుదల చేసిన రూ 1.98కోట్ల నిధులతో ఫర్నిచర్ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎక్స్‌రే ప్లాంట్, సీటీ స్కాన్, రెండు అంబులెన్స్‌లు, ఐసీయూ కేంద్రం, రోగులందరికీ డయాలసిస్ సేవలు కల్పించా లని కోరారు. నియోజకవర్గ ప్రజలపై ప్రేమ ఉంటే ఎమ్మెల్యే వివేక్ వెంటనే స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు జాడి తిరుపతి, నాయకులు కొండపాక చారి, బత్తుల సమ్మయ్య, కేవీఎం శ్రీనివాస్, వెంకటనర్సయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, శివ కృష్ణ, వంశీ, శ్రీపాల్, రాజు, సాయి, శంకర్, గణేశ్‌సింగ్, రాజబాబు, రాజన్న, పోచన్న, శంకర్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యమివ్వాలి

• ప్రైవేట్ దవాఖానాల వైద్యులతో మంచిర్యాల ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనిత

మంచిర్యాల ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనితతో ప్రైవేట్ గైనకాలజిస్ట్‌లు

మంచిర్యాల అర్బన్, జూన్ 29: సిజేరియన్ ప్రసవాలు తగ్గించి, సాధారణ ప్రసవా లకే ప్రాధాన్యమివ్వాలని ప్రైవేట్ దవాఖాన వైద్యులకు మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో అనిత సూచిం చారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాల యంలో జిల్లాలోని ప్రైవేట్ దవాఖానల గైనకాలజిస్టుతో సమీక్షా సమావేశం నిర్వహించారు.క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ ప్రకారం ప్రతి ఒక్కరూ రిజిస్టర్ చేసుకోవాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో హెచ్చరించారు. ప్రతి దవా ఖానలో ఫీజులు, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవలు, ఫైర్ సర్టిఫికెట్, బయో వేస్టేజ్ అన్ని రకల సేవలపై వివరాలు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్వాలిఫైడ్ పారామె డికల్ సిబ్బందిని నియమించి రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలన్నారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిం చాలని కోరారు. ప్రసవాల వివరాలను ప్రతి నెలా అందిం చాలని తెలిపారు. ఈ సమావేశంలో పీవో డా.నీరజ, డెమో బుక్క వెంకటేశ్వర్, డీపీవో ప్రశాంతి, 23 మంది గైనకాలజి స్టులు పాల్గొన్నారు.

మెరిట్, సెలక్షన్ జాబితా విడుదల

జాతీయ ఆరోగ్య మిషన్ క్రింద జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మంచిర్యాల పరిధిలోని ఎన్ఎంసీ స్టాఫ్ కాంట్రాక్ట్/ఔట్‌సో ర్సింగ్ సంబంధించిన మెరిట్ అండ్ సెలక్షన్ జాబితాను విడుదల చేసినట్లు మంచిర్యాల ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో డా.అనిత శనివారం ప్రకటనలో తెలిపారు. https://mancherial.telangana.gov.inలో జాబి తాను పొందుపరిచినట్లు, సెలక్ట్ అయిన అభ్యర్థులు వచ్చే నెల 1 న జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో ఉ.11.30 గం.ల వరకు ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని తెలిపారు.

సీపీని కలిసిన డీసీపీ

సీపీకి మొక్కను అందజేస్తున్న డీసీపీ

మంచిర్యాల అర్బన్, జూన్ 29: మంచిర్యాల డీసీపీగా బాధ్యతలను స్వీకరించిన భాస్కర్ శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, మంచిర్యాల జిల్లా జడ్జి బోయ శ్రీనివాస్‌ను వేర్వేరుగా మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి మొక్కను బహూకరించారు.

కలెక్టర్‌ను కలిసిన టీజీఎఫ్‌డీసీ అధికారులు

మంచిర్యాల అర్బన్, జూన్ 29: మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్ డీసీ) కాగజ్ నగర్ డివిజనల్ మేనేజర్ శ్రీ శ్రావణి, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్‌లు గోగు సురేశ్ కుమార్, ఇ.లక్ష్మణ్ శని వారం మర్యాద పూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. టీజీఎ ఫ్‌డీసీ ద్వారా సీఎస్ఆర్ నిధులతో ప్లాంటేషన్ పనులు, తదితర కార్యక్రమాలను కలెక్టర్‌కు వివరించారు. జైపూర్ మండలం కుందారం జడ్పీ పాఠశాలకు కావాల్సిన ఫర్నిచర్ టీజీఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో సీఎఫ్ఆర్ కింద మంజూరైన నిధులతో సమకూర్చా లని, తాగు నీరు, టాయిలెట్స్ వసతులు కల్పించాలని కోరారు.

రిటైర్డ్ పోలీస్ అధికారులకు సన్మానం

మంచిర్యాల అర్బన్, జూన్ 29:రామగుండం కమిషనరేట్ పరి ధిలో సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికా రులు, సిబ్బందిని కమిషనరేట్ కార్యాలయంలో శనివారం సీపీ ఎం.శ్రీనివాస్ సన్మానించారు. ఉద్యోగ విరమణ పొందిన శ్రీరాం పూర్ మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సీహెచ్ రాజమౌళి గౌడ్, సబ్ ఇన్‌స్పెక్టర్లు సిరాజ్. అహ్మద్, దశరథ్ రెడ్డి, లచ్చన్న, డీ స్వామి, హెడ్ కానిస్టేబుల్ కృష్ణమాచారి, జూనియర్ అసిస్టెంట్ రామచం ద్రంను సీపీతో పాటు పోలీస్ అధికారులు సన్మానించారు.

సమస్యలు పరిష్కరించాలని చైర్మన్‌కు వినతి

మంచిర్యాలటౌన్, జూన్ 29: మంచిర్యాల మున్సిపల్ కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం తమ సమస్యలు పరిష్క రించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్యకు వినతిపత్రం అందించారు. మంచిర్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారి శుధ్య కార్మికుల్లో 60 ఏళ్లు పైబడిన వారి స్థానంలో వారి కుటుంబ సభ్యులు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని, రెయిన్‌కోట్‌లు ఇవ్వాలని, పర్మినెంట్ చేసేంతవరకు రూ. 26 వేలు వేతనం అంద జేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శ్యామ్‌కుమార్, అధ్యక్షుడు గోగర్ల ఆశయ్య, సభ్యులు వాసాల కుమారస్వామి, రామస్వామి, తిరుపతి, ఇప్పరవి, శశిధర్, రాకేశ్, నవీన్, ఉదయ్‌కుమార్, సుధా కర్, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

దండేపల్లి, జూన్ 29: లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన దాసరి ప్రేంచంద్, డైరెక్టర్లు కట్కూరి రాజన్న, గాండ్ల విజయ్, బండ రాకేశ్, కన్నాక జంగులను మండలంలోని మేదరిపేటలో జరిగిన కార్యక్రమంలో అంబేద్కర్ మండల శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. అంబేద్కర్ సంఘ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

కాగజ్‌నగర్, జూన్ 29: ఎన్నికల సమయంలో దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులకు రూ.4 వేలు పింఛన్ ఇస్తా మని కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ అమలు చేయాలని దివ్యాం గుల సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. కాగజ్‌నగర్ పట్టణం లోని బాల భారతి విద్యాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జూలై 3న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక కుమ్రం భీం ఆసిఫాబాద్ ఆధ్వర్యంలో ధర్నా చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల కమిటీ జిల్లా అధ్య క్షుడు రాజేశ్, కార్యదర్శి ఆనంద్ కుమార్, దస్తగీర్, రాజు, సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

దుప్పిని వేటాడిన నిందితుల రిమాండ్

కాగజ్‌నగర్, జూన్ 29: దుప్పిని వేటాడిన కేసులో కాగజ్‌నగర్ మండలం వేంపల్లి బీట్ పరిధిలోని మన్నెగూడకు చెందిన నలుగురినిరిమాండ్ చేసినట్లు ఎఫ్ఆర్‌వో రమాదేవి, డిప్యూటీ రేంజ్ అధికారి శశిధర్ బాబు శనివారం తెలిపారు. చుక్కల దుప్పిని వేటాడి చంపినందుకు మన్నెగూడకు చెందిన భిక్షపతి, చిలకయ్య, నగేశ్, రమేశ్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అటవీ అధికారులకు తాబేలు అప్పగింత

కాగజ్‌నగర్, జూన్ 29: కాగజ్‌నగర్ పట్టణంలోని గుంటూర్ కాల నీకి చెందిన దంపతులు మహేశ్, గీత తమ ఇంటి ఆవరణలో వచ్చిన తాబేలును శనివారం కాపాడారు. కాపాడిన తాబేలును కాగజ్‌నగర్ అటవీ శాఖ డివిజన్ కార్యాలయంలోని ఇన్‌చార్జి ఎఫ్ డీవో అప్పలకొండకు అప్పగించారు. దంపతులకు అధికారులు అభినందించారు. తాబేలును సమీప అటవీ ప్రాంతంలో వదిలిపె ట్టారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రమాదేవి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డును కాపాడాలి

పెంచికల్ పేట్, జూన్ 6 : మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఎర్రగుంటకు చెందిన యువకులు ఎస్ఐ కొమురయ్య వినతి పత్రం అందజేశారు. బీటీ రోడ్డుపై కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లు ప్రయాణిస్తే రోడ్డు దెబ్బతినే ప్రమాదం ఉందని కేజ్‌వీల్స్‌తో నడు పకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు వసంత్, తిరుపతి, భాస్కర్, భీమేశ్ తదిత రులు పాల్గొన్నారు.

అట్రాసిటీకేసు నమోదు చేయాలి

దహెగాం, జూన్ 29: మండలంలోని హత్తిని గ్రామానికి చెందిన చాపిల వెంకటేశ్‌పై కులం పేరుతోదాడి చేసిన అదే గ్రామానికి చెందిన పొన్నం సాయి, పొన్నం శ్రీనివాస్,పొన్నం రాకేశ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసుతో పాటు హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఆట్రాసిటి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా సభ్యులు రేగుంట కేశవరావు డిమాండ్ చేశారు.ఆయన వెంట ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంబాల రమేశ్, జిల్లా ఉపాధ్యక్షుడు గద్దల కిశోర్, మండల అధ్యక్షుడు నక్క శ్రీనివాస్, నాయకులు లచ్చన్న బాపు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని శుభ్రంగా ఉండాలి

కోటపల్లి, జూన్ 29 : వర్షాల దృష్ట్యా గ్రామంలో చెత్తా చెదారాన్ని తొలగించి శుభ్రంగా ఉంచాలని కోటపల్లి ఎంపీవో సత్యనారా యణ సూచించారు. కోటపల్లి మండలంలోని సిర్సా గ్రామాన్ని సందర్శించారు. ముందుగా రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యదర్శి సదయ్యకు పలు సూచనలు చేశారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

భీమారం, జూన్ 29 : అంగన్‌వాడీలు పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో రాధా రాథోడ్ సూచించారు. భీమారం మండల కేంద్రంలోని సెక్టార్ సమావేశం నిర్వహించగా ముఖ్య అతిథిగా ఎంపీడీవో రాధా రాథోడ్ పాల్గొని మాట్లాడారు. పిల్లల హాజరు శాతం పెంచాలని, సమయ పాలన పాటించాలని సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీలకు సూచించారు.

పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలి

• విద్యార్థుల ధర్నా

ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు

నస్పూర్, జూన్ 29 : మంచిర్యాల పట్ట ణంలోని స్థానిక హమాలీవాడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ శనివారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు రోడ్డుపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో ఒక్కరే ఉపాధ్యా యుడు ఉండడంతో విద్యా బోధన సరిగ్గా అందడం లేదన్నారు. బోరు మోటర్ కొన్ని నెలలుగా పనిచేయడంలేదని, తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ప్లేట్లు , చేతులు కడగడానికి నీరు లేదని మళ్లీ ఇంటికి వెళ్లి కడుక్కుంటున్నామని తెలిపారు. పాఠశా లలోని బాత్రూమ్‌లు సరిగ్గా లేక ఇబ్బం దులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటి కైనా పాఠశాలలోని సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు చిప్పకుర్తి శ్రీనివాస్, చేరాల వంశీ, బోయిన హరికృష్ణ, ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

రెబ్బెన, జూన్ 29 : మండలంలో ఆది వారం మంత్రి సీతక్క పర్యటనను విజయ వంతం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు పిలుపునిచ్చారు. శనివారం మండలం లోని కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు లావుడ్య రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుర్గం దేవాజీ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు మోడెం సుద ర్శన్‌గౌడ్, మోడెం చిరంజీవిగౌడ్, మాజీ జడ్పీటీసీ దుర్గం సోమయ్య ఉన్నారు.

మంత్రి చేతుల మీదుగా దవాఖాన ప్రారంభం

దహెగాం, జూన్ 29 : మండల కేంద్రంలో నూతనంగా 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.1.50 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ దవాఖానను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించనున్నట్లు మండలాధికారులు తెలిపారు. ప్రారంభా నికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

'హిట్ అండ్ రన్' కేసులపై సమీక్ష

మాట్లాడుతున్న అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితారెడ్డి

మంచిర్యాల అర్బన్, జూన్ 29: మంచిర్యాల అదనపు సీనియర్ సివిల్ జడ్జి అర్పితారెడ్డి శనివారం కోర్టు హాలులో హిట్ అండ్ రన్ కేసులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో మంచి ర్యాల, బెల్లంపల్లి ఆర్డీవోలు పడాల రాములు, హరికృష్ణ, మంచి ర్యాల ఏసీపీ ఆర్ ప్రకాశ్ పాల్గొన్నారు. బాధితులకు నష్టపరిహారం త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

మొక్క నాటుతున్న ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

కాగజ్‌నగర్, జూన్ 29: మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీని వాస్ పిలుపినిచ్చారు. కాగజ్‌నగర్ మండలంలోని వంజీరి చెక్‌పోస్టు సమీపంలో బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి పురస్కరించుకొని శనివారం ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమం నిర్వహిం చారు. తల్లిదండ్రుల పేరిట 200 మొక్కలు నాడడంతో పాటు 200 మొక్కలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాంత్‌కు ఘన నివాళి

చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతకానీ మహర్ నాయకులు

మందమర్రి, జూన్ 29: తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన మందమర్రి పట్టణం రామన్‌కాలనీకి చెందిన రాంటెంకి శ్రీకాంత్ జయంతి వేడుకలను శనివారం ఆయన నివాసం వద్ద నేతకాని మహర్ సంక్షేమ సంఘం, నేతకాని సమన్వయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో నేతకాని మహర్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్, దుర్గం నరేశ్, దుర్గం గోపాల్, కలాలి నర్సయ్య, కామెర ప్రకాశ్, గొల్ల రాజమల్లు, దాగం మల్లేశ్, గోమాస రాజం, సోదరి తిరుపతి, రాంటెంకి వాసుదేవ్, కామెర శ్రీనివాస్, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అనపర్తి యువ రాజ్, మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ సునార్కర్ రాంబాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గోలేటి లక్ష్మి తదితరులున్నారు.

విద్యార్థులకు కవితల పోటీలు

నస్పూర్, జూన్ 29 : మంచిర్యాలలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు జిల్లా స్థాయి పోస్టర్ మేకింగ్, కవితల పోటీలను నిర్వహించినట్లు డీఈవో యాదయ్య తెలిపారు. భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువును తట్టుకునే అంశంపై జిల్లాలోని అన్ని పాఠశాలలకు పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీల్లో 44 పాఠశాలల నుంచి 206 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలి పారు. జిల్లా స్థాయి మేకింగ్ పోస్టర్ పోటీల్లో ప్రీతికుమారి , రెండవ బహు మతి శ్రావ్య, మూడవ బహుమతి దివ్య, కవితల పోటీలో మొదటి బహు మతి హాసిని, రెండవ బహుమతి సాహిత్య, మూడో బహుమతి సాయిస్పం దన గెలుచుకున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, గైడ్ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాల పంపిణీ

మందమర్రి రూరల్,జూన్ 29 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని అమ్మ ఆదర్శ యూత్ వ్యవస్థాపకుడు బండారి రవి కుమార్ పేర్కొన్నారు. మందమర్రి మండలంలోని వెంకటాపూర్, గుడిపెల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు, పెన్సిళ్లు, బలపాల ప్యాకెట్లు రబ్బర్ శనివారం అమ్మ ఆదర్శం సభ్యుల ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు మంతెన సుమన్, సంజీవ్ రజినీకాంత్, ఉపాధ్యాయులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రెబ్బెన, జూన్ 29 : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఏటుకూరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మండలంలోని గంగాపూర్ మండల పరిషత్ పాఠశాలలో హెచ్ఎంగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన మాల్వె చంద్రకాంత్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ నాయకులు చునార్కర్ అనిల్, బత్తుల సదానందం, అబ్దుల్ లతీఫ్, రాజక మలాకర్‌రెడ్డి, రవిప్రసాద్, సత్తయ్య, శ్రీలత, వసుంధర, ఝాన్సీరాణి, వెంకటేశ్వరరావులతో పాటు పలువురు ఉన్నారు.

రైతుభరోసాపై అభిప్రాయ సేకరణ

దండేపల్లి, జూన్ 29 : దండేపల్లి మండల కేంద్రంలోని నెల్కివెంకటాపూర్ పీఏసీఎస్ కార్యాలయంలో శనివారం రైతు భరోసాపై రైతుల నుంచి అభి ప్రాయ సేకరించారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలన్నారు. నిబంధనల పేరిట ఇబ్బందులకు గురిచేయవద్దన్ని కోరారు. ఈ కార్యక్ర మంలో పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, డిప్యూటీ రిజిస్ట్రార్ ఆడిటర్ రాథోడ్ బిక్కు, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, సహకార సంఘ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట,జూన్ 29 : పట్టణంలోని రైతు వేదికలో జెండావెంకటాపూర్ సహ కార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై రైతుల నుంచి అభిప్రా యాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ తిప్పని లింగన్న, డీఆర్‌డీఏ ప్రత్యేక అధికారి రాథోడ్ బిక్కు, ఏఈవో గోవర్ధన్ రెడ్డి, సీఈవో విష్ణువర్ధన్ రావుతో పాటు సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా కంబోజుని జెండా పండుగ

దహెగాం, జూన్ 29 : దహెగాంలో గ్రామస్తులు కంభోజుని జెండాను ప్రధాన వీధుల గుండా శనివారం శోభాయాత్రగా ఊరేగిస్తూ ఇల్లారి వద్ద ప్రతిష్ఠించారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం ప్రారంభంలో ఈ జెండా కర్రను ప్రతిష్టిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు.

పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకి ఘనస్వాగతం

జైపూర్, జూన్ 29: పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపెల్లి ఎంపీగా విజయం సాధించి శనివారం మొట్టమొదటి సారిగా చెన్నూర్ నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా మండలంలోని ఇందారం వద్ద కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి, ఎంపీ వంశీకి గజమాల, శాలువాలతో సన్మానించారు. స్వాగతం పలికిన వారిలో చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, సీనియర్ నాయకులు దుర్గం నరేశ్, ముక్త శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఫయాజ్, ప్రధానకార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

సీసీసీ నస్పూర్, జూన్ 29: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు గంగిపెల్లి రాజేశం కుటుంబానికి నస్పూర్ మున్సిపల్ చైర్మన్ సుర్కిళ్ల వేణు శని వారం రూ.5వేల ఆర్థిక సాయం అందజే శారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు ప్రశాంత్‌న గర